01ATP19F_01ATP19F.qxd 19-07-2023 PM 10:56 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 20 జూలై 2023 పేజీలు : 04

సంక్షేమ హాస్టళ్లలో సీట్లు భర్తీ చేయండి

- మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించండి - అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

- స్టాండింగ్ కమిటీ సమావేశంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జూలై 19 ప్రభాతవార్త

జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, పూర్తిస్థాయిలో సీట్ల భర్తీ చేసే దిశగా చర్యలు చేపట్టాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశాలను బుధవారం నిర్వహించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన పలు స్థాయి సంఘాల సమావేశాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల పురోగతిపై చర్చించి ప్రతి సమావేశంలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను ఏ స్థాయిలో పరిష్కారమయ్యాయని అధికారులను జడ్పి చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. సభ్యులు సమావేశాల్లో తీసుకొచ్చే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై జడ్పి చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శెట్టూరు, కంబదూరు మండలాల్లో మధ్యాహ్నం భోజనం తిని విద్యార్థుల అస్వస్థతకు గురయ్యారని, ఇందులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలోని మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం పక్కనే సావిత్రిభాయి పూలే విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో 104 సర్వీసులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన పనులకు బిల్లులు రాలేదని, పలువురు సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా త్వరితగతిన బిల్లులు చెల్లించేలా అధికారులు చూడాలని సూచించారు. అదే విధంగా జడ్పి వైస్ చైర్మన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో సైతం పలు అంశాలను చర్చించి సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా సమావేశాల్లో జడ్పి వైస్‌చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, తోపాటు పలువురు జడ్పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ సమ్మర్ రివిజన్ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పెషల్ సమ్మర్ రివిజన్-2023 ఫైనల్ పబ్లికేషన్‌లో భాగంగా ఈ నెల 21వ తేది నుండి ఆగస్టు 21వ తేది వరకు నిర్వహించే ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని విసి హాలు నుండి పెరనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్‌డిఓలు, బిఎల్‌ఓలు, ఈఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిఎల్‌ఓలకు శిక్షణ పెండింగ్ ఉంటే ఇవ్వాలని, క్షేత్రస్థాయికి వెళ్ళే ముందు సర్వే ఎలా చేపట్టాలని దానిపై శిక్షణ అవసరమన్నారు. బిఎల్‌ఓ విజిట్ షెడ్యూల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. ఈ నెల 21వ తేదిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించి కార్యక్రమాలు మొదలు పెట్టాలన్నారు. ఈ సర్వేలో వాలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లో పాల్గొనేందుకు వీలులేదన్నారు. జాగ్రత్తగా సర్వేలు చేస్తే ఎన్నికల సమయంలో సమస్యలు రావని, మార్పులు చేర్పులు జాగ్రత్తగా 100శాతం పరిశీలించిచేయాలన్నారు. 4 శాతం కంటే ఎక్కువ ఆడిషన్స్ ఉంటే ఎఇఆర్‌ఓలు పిరశీలన చేసి రిపోర్ట్ అందించాలని, 2 శాతం కంటే ఎఇఆర్‌ఓలు పరిశీలన చేసి రిపోర్ట్ అందించాలన్నారు. 2 శాతం కంటే ఎక్కువ తొలగింపులు ఉంటే ఈఆర్‌ఓలు పరిశీలించాలని, వ్యక్తిగతంగా ప్రతి మార్పులు, చేర్పులను పరివీలించి రిపోర్ట్ అందిచాలన్నారు. వచ్చిన ఫిర్యాదు ఎంతవరకు నిజమో క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు మొబైల్ ద్వారా ఒక ఫోటో తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ కొండయ్య, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, ఎన్నికల విభాగండిప్యూటీ తహశీల్దా మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న 'సురక్ష'తో అర్హులకు లబ్ధి

- జి.కొట్టాల జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి

జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి

పామిడి, జూలై 19 ప్రభాతవార్త

జగనన్న 'సురక్ష కార్యక్రమం ద్వార అర్హులందరికీ లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గౌతమి పేర్కొన్నారు. మండల పరిదిలోని జి.కొట్టాల గ్రామంలో బుధవారం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచు చెన్నమ్మ అద్యక్షతన నిర్వహించగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖితతో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారినికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష వినూత్న కార్య క్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. 11 రకాల ప్రభుత్వ సేవలను ఎలాంటి రుసుము లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. జులై 1వ తేది నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తింగా 1.51 లక్షల సర్టిఫికెట్లను అందజేయటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఒకవైపు గడప గడపకు కార్యక్రమం ద్వార ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పరిష్కరిస్తుండగా మరోవైపు అధికారులంతా స్పందన, జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ ద్వార సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల సమస్య సత్వర పరిష్కారానికి పట్టణ, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు ఇంటింటికి వెళ్ళి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహణ కల్పిస్తున్నందున ఈకార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఆధార్ లింకు, జనన, మరణ దృవీకరణ పత్రాలు, ఇతరత్ర సేవలను ప్రత్యేక క్యాంపుల నందు వారం రోజుల్లో అందిస్తున్నామని ఇదేక్రమంలో వాలంటరీ వ్యవస్థ ద్వార ప్రజలకు మెరుగైన సేవలు, అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసమే అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలియజేస్తూ గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వాటి ద్వార కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరికి లబ్ది చేకూరుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేధిక జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో ప్రజల నుండి వచ్చిన సఅర్జీలను బాద్యతతో పరిష్కారం చూపిస్తున్నారని ప్రజాశ్రేయస్సు కోసం ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వార పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందస్తుండటంతో వారికి ఎంతో మేలు జరుగుతుందని అర్హత ఉన్న ఏ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందలేదన్న మాట రాకుండా ప్రతిఒక్కరికి పారదర్శకంగా పథకాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమి పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనును పరిశీలిస్తూ త్వరగతగతిన పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర, పామిడి ప్రత్యేక అధికారి అప్పాజి, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, తహశీల్దార్ సునీతాబాయి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఆర్ఐ క్రాంతికుమార్, ఏపిఎస్పీడిసిఎల్ ఏఈ మధుసూదన్, పంచాయతీరాజ్ జేఈ హేమ్లానాయక్, వైస్ ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయ కన్వీనర్లు బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు జానకిరామిరెడ్డి, జోజోడే కుమార్, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం.హెచ్. అనీల్‌కుమార్ రెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పార్వ తీశ్వర్‌రెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, మునగల రంగనాయకులు, రామ చంద్ర, నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కుమ్మెత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు పథకాల ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి

పామిడి నూతన ప్రభుత్వాసుపత్రి పనులను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

నాడు-నేడు పనుల నాణ్యతలో రాజీపడద్దు

- అన్ని పాఠశాలలకు సురక్షిత నీరు, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి - జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు

పుట్టపర్తిరూరల్, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతున్న నాడు-నేడు పనుల నాణ్యతలో ఎలాంటి రాజీపడరాదని, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో నాడు-నేడు ఫేస్ 2ఎ కార్యక్రమాల అమలులో వెనుకబడిన మండలాలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుతో, ఫీల్డ్ ఇంజనీర్లు, ఎంఇఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి, ఇంజనీర్లు అన్వర్ బాషా, వెంకటరమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాభివృద్ధి ద్వారా ప్రగతి సాధ్యమన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండవదశ నాడు నేడు పనులు చేపట్టి వేలకోట్లరూపా యలుఖర్చుచేస్తోందని సంబంధితఅధికారులు బాధ్యతగా పనులు చేయించాలన్నారు. రెండవ దశలో 10 అంశాలలో నాడు నేడు క్రింద పాఠశాలలు, కళాశాల ల్లో వసతులు కల్పించడం, పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, అంగన్‌వాడీలలో అదనపు తరగతి గదులు నిర్మాణం, అంగన్‌వాడీలలో పూర్త స్థాయి, పార్షియల్ మరమ్మత్తు చేపట్టాలని సూచించారు. రక్షిత త్రాగునీటి కోసం నీటి శుద్ది యంత్రాలు ఏర్పాటు, బాలురు, బాలికలు వేరువేరుగా మరు గుదొడ్లు, కరెంట్ సౌకర్యాలు, ఇంగ్లీష్‌ల్యాబ్‌ల ఏర్పాటు, గదులలో ఫర్నీచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పాఠశాలల భవనాల పేయింటింగ్, అదనపు తరగతి గదుల ప్రహరీ నిర్మాణం పలు అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఫేస్ 2 క్రింద 1081 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని, ఫేస్ 2ఎ క్రింద 631 పాఠశాలలో వివిధ దశలలో నాడు-నేడు పనులు జరుగుతున్నాయన్నారు. జిఆల్లలో 10 మండలాలలో చాలా వెనుకబడి ఉన్నాయని, మడకశిర,రోళ్ళ, గోరంట్ల, పెనుకొండ, హిందూపురం అర్బన్, చిలమత్తూరు, బుక్కపట్నం, అమరాపురం, ధర్మవరం, అర్బన్ ప్రాంతాలలో నాడు-నేడు పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. చేసిన పనులకు ఎప్పకప్పుడు ఖర్చుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఆయా పాఠవాలల్లో చేపట్టిన పనులను క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రతివారం తప్పనిసరిగా పనుల పురోగతిని తెలియజేసేలా ఫోటోలు తీసి మనబడి నాడు-నేడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, పనులకు సంబంధించి సిమెంట్, ఇసుక,మెటీరియల్ సమస్య లేకుండా ఎప్పటి కప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంజనీర్లకు అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి బుధవారం నాడు-నేడు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే సమావేశంలో ఖచ్చితంగా ఎంపిడిఓలు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయచంద్రరెడ్డి, పది మండలాల ఎంఇఓలు, ఫీల్డ్ ఇంజనీర్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

కంకర అక్రమరవాణపై కఠిన చర్యలు తీసుకోండి

-రెవెన్యూ, పోలీస్,మైన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

అక్రమంగా కంకర (ఇల్లీగల్ గ్రావెల్) రవాణా చేస్తే సంబంధిత క్వారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మైన్స్ శాఖ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కడ కంకర అక్రమ రవాణా జరిగిన ఉపేక్షించరాదని, అక్రమ మైనింగ్ జరగడానికి వీలులేదన్నారు. తహశీల్దార్, పోలీస్, మైన్స్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, జిల్లాలోని మడకశిర, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం, తదితర ప్రాంతాల పరిధిలో ఇల్లీగల్ యాక్టివిటీ ఎక్కువైందని, అక్రమంగా ఎక్కడ రవాణా చేసిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణా చేసే వాహనాలు పట్టుబడితే వెంటనే సీజ్ చేయాలని, జిల్లాలో జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ పనులు ఎక్కువగా జరుగుతున్నాయని, గ్రావెల్ అక్రమంగా తరలించడాన్ని అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కొండయ్య, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, మైన్స్ జిల్లా అధికారి రామ్మోహన్ రావు, డిఎస్‌పి వాసుదేవన్, మైనింగ్స్ జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఏవిఆర్ హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ డివిజన్ ఎఇఇ కైలాస్‌కుమార్ రాజు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఇన్‌చార్జ్ చొరవతో..

- మార్కెట్ సమస్యల పరిష్కారానికి శ్రీకారం - వేణురెడ్డికి థ్యాంక్స్ చెప్పిన వ్యాపారులు

వేణురెడ్డిని సన్మానిస్తున్న వాణిజ్యవాపారుల సంఘం

ఫుట్‌పాత్ వ్యాపారులను ఖాళీ చేయిస్తున్న పోలీసులు

హిందూపురం, జూలై 19 ప్రభాతవార్త

ఎంతో కాలంగా మున్సిపల్ నూతన మార్కెట్‌లో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు ప్రత్యేక చొరవ చూపి శ్రీకారం చుట్టారు. గత టిడిపి పాలనలో పాత మార్కెట్‌ను పడగొట్టి కొత్తగా నిర్మించిన మార్కెట్ భవనం గోదామును తలపించేలా అధ్వాన్నంగా డిజైన్ చేసి నిర్మించడం తెలిసిందే. అయితే వేరు మార్గం లేక దీనిపై ఆధారపడిన వ్యాపారులు లక్షలాది రూపాయలు ఒక్కక్కరు వేలం పాడి మున్సిపాలిటీకి దాదాపు 18 కోట్ల ఆదాయాన్ని సమకూర్చారు. ఏరు దాటేంత వరకు ఓడ మల్లయ్య..ఏరు దాటాక బోడి మల్లయ్య అన్న రీతిలో మున్సిపల్ అధికారులు వేలానికి ముందు అనేక హామీలు ఇచ్చారు. ఇది నమ్మిన వ్యాపారులు భారీ మొత్తంలో చెల్లించి దుకాణాలు పొందినప్పటికి వ్యాపారాలు జరిగేందుకు అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో వారి బ్రతుకులు అప్పులపాలై రోడ్డున పడ్డాయి. మార్కెట్‌లో షాపులు తీసుకున్న వాణిజ్యవిభాగం కాంప్లెక్స్ ఎదురుగా రీటైల్ కూరగాయల వ్యాపారులు 8 నెలల నుండి అడ్డుగా వేసుకుని విక్రయాలు చేపట్టారు. మార్కెట్‌కు 3 కిలోమీటర్ల మేర ఎక్కడా కూడా ఫుట్‌పాత్‌లో తోపుడుబండ్ల విక్రయాలు జరగవని హామి ఇచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంతో అవి యదావిధిగా జరగగా ప్రజలు మార్కెట్ భవనంలోకి వచ్చి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో రీటైల్ కూరగాయల వ్యాపారులు ఇలా వాణిజ్య కాంప్లెక్స్ ఎదురుగా విక్రయాలు చేయడంతో అది వాణిజ్య వ్యాపారులకు అడ్డంకిగా మారిపోయింది. వీరిని ఇక్కడి నుండి తొలగించాలని కోరుతూ 8 నెలల నుండి పాలకులు, అధికారుల చుట్టూ వాణిజ్య వ్యాపారులు తిరిగినా ఫలితం లేకపోవడంతో ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. అయినా ఫలితం లేక నిరాశ చెందకుండా పోరాడుతూనే వున్న క్రమంలో ఇటీవల నూతన వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు ఘనస్వాగతం ర్యాలీ సమయంలో సమస్యపై వారు ఆమెకు వినతిపత్రం ఇచ్చారు. ఈ క్రమంలోనే బుధవారం దీపికావేణు ఆదేశాలతో స్పందించిన మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, ఒన్‌టౌన్ సిఐ ఈరన్న, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది అక్కడికి వెళ్లి వారిని ఖాళీ చేయించడంతో తమతమ షాపు రూములకు వారు వెళ్లిపోయారు. అంతేకాకుండా రీటైల్ వ్యాపారుల సమస్య అయిన తోపుడుబండ్లను తొలగించి మార్కెట్ సెల్లార్‌లో వారికి సౌకర్యం కల్పించాలని ఆమె ఆదేశాలు ఇవ్వడంతో గాంధీచౌక్, మార్కెట్ పరిసరాల్లో వాటిని అధికారులు తొలగించారు. రెండు మూడు రోజుల్లో మేళాపురం సర్కిల్ వరకు, మెయిన్‌బజార్ పరిసరాల్లో కూడా తోపుడుబండ్లు వుండకుండా అన్ని మార్కెట్ భవనంలో వుంటే ప్రజలకు ఎంతో సౌకర్యంగా వుంటుందని స్పష్టం చేశారు.

వేణురెడ్డికి థ్యాంక్స్ చెప్పిన వ్యాపారులు :

మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల రాము, కార్యదర్శి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు రహిమాన్, సంయుక్త కార్యదర్శి వినయ్‌కుమార్, కోశాధికారి చంద్ర, తదితరులు బుధవారం సాయంత్రం వైసిపి కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ ఇన్‌చార్జ్ దీపికావేణు భర్త వేణురెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు ఏడాదిగా తాము రకరకాలుగా ఆందోళనలు చేసినా ఎవరూ తమ బాధ పట్టించుకోలేదని మీరు పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణురెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల జోలికొస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవు

- తెలుగు మహిళలు

నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జులై 19 ప్రభాతవార్త

మహిళల జోలికొస్తే ఏ ప్రభుత్వాలకైనా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు సూచన మేరకు మొదట పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగ టి సర్కిల్ వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తు మహిళలపై దాడులు నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మ హిళలు మాట్లాడుతూ.. సైకో జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై వేదింపుఏలు దాడులు రోజురోజుకి ఎక్కువ అవుతున్నాయి అన్నారు. మహిళలను ఆణచివేయాలని చూస్తే వైసిపి పార్టీ కేరాఫ్ అడ్రస్ బంగాళాఖాతమేనని తెలిపారు. మహిళలందరూ ఒక శక్తిగా మారి సైకో జగన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు హయాంలోనే మహిళా అభివృద్ధికి పెద్ద పిట్ట వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నివాళులు అర్పించి...సంతాపం తెలిపి...

నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరేహాళ్ జులై 19 ప్రభాతవార్త : రాయదుర్గం పట్టణ సమీపంలోని పైతోటకు చెందిన నాయకుల పారెస్టు రామాయ్య(75) అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ సమాచారం తెలుసుకున్న రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, మిత్రులతో కలసి మృతుడి స్వగృహంకు చేరుకుని ఆయన బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబపెద్ద గతించారన్న దిగులు చెందక ధైర్యంగా కుటుంబంను ముందుకు నడిపించాలని మృతుడి భార్య ఇతర కుటుంబ సభ్యులకు సూచించారు. మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి మృధుస్వభావి మరణించడం బాదాకరమని ఆ భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని వారు ప్రార్థించి తన ప్రఘాడ విస్వాసం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులు పైగేరి హామాలీ యూనియన్ అధ్యక్షులు గురుమాల్ శ్రీనివాసులు, బీమరాజులు, వడ్డే వెంకటేశులు, గొల్ల నాగరాజు, మాజీ కౌన్సిలర్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

మినీకిట్లు పంపిణీ చేసిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

మినీకిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

బ్రహ్మనముద్రం జులై 19 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని ఆర్‌బీకే కేంద్రంలో పేద ప్రజలకు ఉచితంగా అందించడానికి వచ్చిన 140 మినీ విత్తన వేరుశనగ కాయలను భుధవారం అగ్రికల్చర్ ఆఫీసర్ సరిత అధ్వర్యంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి రైతులకు విత్తన వేరుశగను రైతులకు అందించారు. అనంతరం రైతులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి ఏఓ సరిత మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందులు సలహాలు సూచనలు రైతు భరోసా కేంద్రాలద్వారా పొందాలని తెలిపారు ప్రతి రైతు తాము వేసిన పంటల సాగును ఈక్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ నెల చివరివరకు వేరుశనగ విత్తనాలు ఖరీఫ్‌కు అనువైన సమయం అన్నారు తరువాత చిరుదాన్యాల సాగుకు అవసరమైన దాన్యాలను ఆర్‌బీకే ద్వారా నమెదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ బసవరాజు, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ పూజ, ఎంపిటీసి భూషప్ప తదితరులు పాల్గొన్నారు

వైయస్ఆర్ కంటివెలుగు కార్యక్రమంకు అనూహ్య స్పందన

-ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై సమీక్షా సమావేశం

కంటి వైద్యం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మనముద్రం జులై 19 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైయస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంకు అనూహ్య స్పందన అచ్చిందని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమను అనంతపురం యాపిల్ కంటివైధ్యశాల అధ్వర్యంలో నిర్వహించిన వైయస్ఆర్ కంటివెలుగు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు 117 మంది పాల్గోనగా అందులో 66 మందికి అపరేషన్ కోరకు రెకమండేషన్ చేశారు. అందులో 10 మందికి కంటి అద్దాలకు రెఫర్ చేసినట్లు డాక్టర్ రాజేష్‌కుమార్ తెలిపారు. అనంతరం అరోగ్యకేంద్ర అభివృద్ధిపై కమిటీ సమావేశం నిర్వహించి డాక్టర్ మాట్లాడుతూ హాస్పెటల్ అభివృద్ధికి నాడు నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధిపనులు జరుగుతున్నట్టు తెలిపారు. నాడు నేడు పనులలో అలసయంగా కాంట్రాక్టర్ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. హాస్పెటల్ అభివృద్ధిపై కమిటీతో చర్చించినపలు అంశాలు చర్చించిన అనంతరం ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కా క్రమంలో ఎంపిపి కంభం చద్రశేఖర్‌రెడ్డి, కన్వినర బసవరాజు, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ పూజ. ఎంపిడీఓ దాసానాయక్, ఈఓఆర్‌డి వెంకట్‌నాయక్, భూషప్ప ,తదితరులు పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలే స్ఫూర్తి చదువుల దీప్తి డాక్టర్ సాకే భారతి

- అంబేద్కర్ అక్షరీయం అక్షరాంజలి

సాకే భారతిని సన్మానిస్తున్న దృశ్యం

శెట్టూరు, జులై 19 ప్రభాతవార్త : శెట్టూరు అంబేద్కర్ అక్షరీయం ఆధ్వర్యంలో డా.సాకేభారతికి ఘన సన్మానం చేశారు. ఏ వసతుల్లేనిదే బరించే నేటి సమాజ పోకడల్లో తన రెక్కల కష్టం భర్త ప్రోత్సాహంతో విద్యా వెలుగుల రత్నం డాక్టర్ సాకే భారతికి అంబేద్కర్ అక్షరీయం తరపున స్వగ్రామంకు వెళ్లి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అక్షరీయం టీం శేషగిరిరాయుడు, చాలమూరు రాంగోపాల్, గోరంట్ల పీరాసాబ్, సాకేశ్రీహరి మూర్తి, ఎమ్మెస్‌రాయుడు, సురేష్ ప్రదీప్, గురు, శ్రీధర్, మైలరి కుమార్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడు ...అస్తిపంజరమై

- కంబదూరు వెంకటంపల్లిలో ఘటన
- ఘటన జరిగిన 3 నెలలు తరువాత వెలుగులోకి
- మృతదేహానికి 10 అడుగుల దూరంలో పగిలిపోయిన బీర్ బాటిళ్లను గుర్తించిన యువకుని తల్లిదండ్రులు

మృతుడు చరణ్ (ఫైల్ పోటో), సంఘటన స్థలం వద్ద పోలీసుల దృశ్యం

మృతిని అనవాళ్ల దృశ్యం

కంబదూరు, జూలై 19, ప్రభాతవార్త: అదృశ్యమైన యువకుడు అస్తిపంజరమై కనిపించిన ఘటన కంబదూరు మండల పరిధలోని వెంకటంపల్లి గ్రామ శివార్లలో వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెలితే వెంకటంపల్లి గ్రామానికి చెందిన బోగిమ గోవిందప్ప, గంగరత్నల రెండవ కుమారుడు చరణ్ (18) అనే యువకుడు గత మూడు నెలల క్రితం పని నిమిత్తం అనంతపురంకు వెళ్లి అదృశ్యం అయ్యాడు. దీంతో అప్పటి నుంచి తమ కుమారుడి కోసం పలు చోట్ల గాలింపు చేపట్టామని అయిన కూడా అచూకీ లభించలేదనీ యువకుని తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. బుధవారం ఉదయం గ్రామ శివారుల్లో అనుమానస్పద స్థితిలో ఒక చెట్టుకు ఉరి వేసుకోని ఉన్న కోణంలో మృత దేహం అనవాళ్లు గుర్తించిన గొర్రెల కాపరులు సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి చూడగా ఘటన స్థలంఓ పడి ఉన్న సెల్ ఫోన్, వస్త్రల ఆధారంగా మృత దేహం అనవాళ్లను తమ కుమారుడు చరణ్‌దే అని వారు చెప్పారు. విషయం తెలుసుకొన్న కళ్యాణదుర్గం పట్టణ సిఐ తేజోమూర్తి ,మండల ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన 3 నెలల తరువాత వెలుగులోకి వావడంతో గ్రామాల్లో విషాద ఛాయలు ఆలముకున్నాయి. యువకుడి యొక్క అస్థిపంజారాల ఎముకలుపట్టుకొని తల్లివండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు. తమ కుమారుడు హత్యకు గురైనట్లు వారు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలానికి 10 అడుగుల దూరంలో పగిలి పోయిన బీరు బాటిళ్లు ఉన్నట్లు మృతుని బంధువులు చెబుతున్నారు. యువకుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు మీడియాకు వెల్లడించారు. అయితే వైద్య పరీక్షల అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పోలీసులు అంటున్నారు.

జింకను పోలీసులకు అప్పగింత

జింకను అప్పగిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని నూసి కొట్టాలలో కుక్కల దాడిలో గాయపడ్డ జింకను ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించిన రూరల్ఎస్ఐ సుధాకర్, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు.

ప్రభుత్వం 15 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

- జిల్లారైతు సంఘం నాయకులు

రైతు శ్రావణి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

కనగానపల్లి, జులై 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాతపాళ్యం గ్రామానికి చెందిన మహిళ రైతు శ్రావణి మూడు రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి స్వగ్రామంకు బుధవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్పలు మహిళ రైతు శ్రావణి కుటుంబ సభ్యులైన సుధీర్‌రెడ్డి వారి పిల్లలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా రైతు శ్రావణి పంటలు పెట్టి దాదాపు పది లక్షల వరకు అప్పులు పాలయ్యారని దీంతో ఆమె ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ప్రభుత్వ మహిళా చైతు శ్రావణి కుటుంబ సభ్యులకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని అలాగే బ్యాంకులో ఉన్న రుణాలు మాఫీ చేయాలని అన్నారు.

తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని కాజేస్తున్నారంటూ సెల్‌టవర్ ఎక్కిన బాధితుడు

సెల్ టవర్ ఎక్కి హల్ చల్‌చేస్తున్న యువకుడు

కొత్తచెరువు, జులై 19, ప్రభాతవార్త : తమ తాత ముత్తాతల నుండి తమ కుటుంబం ఆధీనంలో ఉన్న ఇంటి స్థలాన్ని కాజేయడానికి సమీపంలో ఉన్న ఒక అంగన్‌వాడీ కార్యకర్త రెవెన్యూ అధికారుల సహాయంతో కాజేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ బాధితుడు సెల్‌ఫోన్ టవర్ ఎక్కి హల్ చేసిన సంఘటనలు బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కొత్తచెరువు మండల పరిధిలోని మైలేపల్లి గ్రామానికి చెందిన వీరప్పగారి నారాయణ స్వామి కుమారుడు వి.శివ అనే యువకుడు బుధవారం ఉదయం 06:00 గంటల సమయంలో సెల్ టవర్ ఎక్కి ఆత్మ ఛేసుకుంటానని, రెవెన్యూ అధికారులు వచ్చి న్యాయం చేసే వరకు కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఎంత బ్రతిమిలాడినప్పటికీ కూడా ఆయన క్రిందకు దిగలేదు. అనంతరం పోలీస్ అధికారులు వచ్చి దాదాపు 3 గంటల సేపు నచ్చజేప్పే ప్రయత్నంచేసి చివరకు దాదాపు 10:00గంటల సమయంలో సెల్ టవర్ నుండి క్రిందకు దించారు. సెల్‌టవర్ ఎక్కిన సదరు యువకుడితో వివరాల ఆరా తీయగా, తాము తాతముత్తాతల నుండి మైలేపల్లి గ్రామంలోని ఊరి నడిబొడ్డున కొట్టం వేసుకొని తమ అవసరాల కోసం వినియోగించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అయితే సదరు స్థలంపై కన్నేసిన ఒక అంగన్ వాడీ కార్యకర్త కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో కాజేయాలని చూస్తోందని ఆరోపించారు. దీంతో తాను రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయిందని, దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు యత్నించినట్లు తెలియజేశాడు. దీంతో పోలీస్ అధికారులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని రెవెన్యూ అధికారులతో చర్చించారు.

ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటాం

-జామియామసీదు కమిటీతో దీపికావేణు

సమస్యలను వివరిస్తున్న ముతవల్లి నూరుల్లాఖాన్

దీపికావేణు దంపతులను సన్మానిస్తున్న జామియామసీదు కమిటీ

హిందూపురం, జూలై 19 ప్రభాతవార్త హిందూపురం జామియామసీదు కమిటీ ఆత్మీయ సమావేశానికి వైసిపి నూతన ఇన్‌చార్జ్ దీపికావేణు హాజరయ్యారు. స్థానిక ఆలిహిలాల్ మైదానంలో కమిటీ కార్యాలయంలో బుధవారం ఈ సమావేశాన్ని ముతవల్లి నూరుల్లాఖాన్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమయం ఆసన్నమైందన్నారు. దీపికావేణు ద్వారా మసీదుల అభివృద్ధి ఇతర సమస్యలు నెరవేరుతాయని ఆకాంక్షించారు. నూరుల్లాఖాన్ వివిధ అంశాలపై వివరిస్తూ జామియామసీదు నిర్మాణం పనుల్లో నిలిచిపోయిన నిధులు, ముస్లింల స్మశానవాటిక స్థలానికి ప్రహరీగోడకు నిధులు విడుదల, ఆలిహిలాల్ పాఠశాలకు గదులు, భోజనశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని తదితర వాటిని వివరించారు. దీనిపై స్పందించిన దీపికావేణు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత ముఖ్యమైన అధికారులతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు అండగా వున్నారని వివరించారు. అనంతర ం పాఠశాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను విద్యార్థులతో మాట్లాడి ఆమె అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద, అమ్మఒడి పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్ దీపికా, ఆమె భర్త వేణురెడ్డిని కమిటీ బృందం ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా కమిటీలోని సభ్యుడు ఒకరు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముస్లింలు ఐక్యంగా వైసిపి అభ్యర్థిని గెలిపించుకుంటామని పార్టీలో నాయకులందరూ ఒకే ప్లాట్‌ఫారం పైకి రావాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రవఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ఖలీల్, హ్యూమయూన్, కార్యదర్శి ముక్తియార్, నస్రుల్లా, షఫీవుల్లా, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముస్తఫా, కమిటీ సభ్యులు హాజరు కాగా కౌన్సిలర్లు ఆసీఫుల్లా, మారుతిరెడ్డి, శివకుమార్, మల్లికార్జున, రామచంద్ర, నాయకులు ఆనంద్‌రె డ్డి, కొటిపి హనుమంతరెడ్డి, రీలర్ల సంఘం అధ్యక్షులు అన్సర్, డాల్ఫిన్‌ముస్తఫా, సిటిసి సాదిక్, శ్రీరామిరెడ్డి, ధనుంజయరెడ్డి, పాల్గొన్నారు.

వేణురెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

వేణు, బాబురెడ్డిలతో చిలమత్తూరు మండల వైసిపి నాయకులు

హిందూపురం టౌన్, జులై 19 ప్రభాతవార్త : హిందూపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త దీపాకా భర్త వేణురెడ్డి, పెనుకొండ నియోజకవర్గం మాజీ సమన్వయకర్త బాబురెడ్డిలను బుధవారం చిలమత్తూరు మండల వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ పటిష్టత, అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించారు. వేణు, బాబురెడ్డిలను కలిసిన వారిలో చిలమత్తూరు వైకాపా కన్వీనర్ ప్రభాక ర్‌రెడ్డి, నాయకులు రాజారెడ్డి, రఘునాథరెడ్డి, శంకరప్ప, బాబేనాయక్, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, వైకాపారాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ సమావేశంలో ఎంఎల్‌సి

సిఎం సమావేశంలో పాల్గొన్న ఇక్బాల్

హిందూపురం టౌన్, జులై 19 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలోని కార్యాలయంలో నిర్వహించిన మైనార్టీల సమావేశంలో ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయండి

పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం టౌన్, జులై 19 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపాలిటీ 7వవార్డులో జరుగుతున్న డ్రైనేజి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె వార్డులో పర్యటించి డ్రైనేజి సమస్యలను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

19 పంచాయితీలకు నలుగురే పంచాయితీ కార్యదర్శిలు

- ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.. అభివృద్ధి ఎలా అంటున్న ప్రజలు

బొమ్మనహాళ్, జులై 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని 32 గ్రామాలకు 19 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయితీకి ఒక కార్యదర్శిఉండాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయితే సిబ్బంది క ఒరత వల్ల మండలానికి నలుగురే పంచాయితీ కార్యదర్శిలు ఉన్నందున ఒక్కొక్కరికి నాలుగు, మూడు పంచాయితీలు అదనంగా అప్పగించి విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క పంచాయితీ కార్యదర్శి నాలుగు గ్రామాల స్థానిక సమస్యలు తీర్చడంలో విఫలమైనారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రధానంగా తాగునీరు మురికి కాలువలు మరమ్మత్తులు వీధి బల్బులు మౌలిక సదుపాయాలు సమకూర్చడంలో విఫలమైనరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి ఒక కార్యదర్శి నియమిస్తే మౌలిక సదుపాయాలు ప్రజల అవసరాలు తీర్చడం సులభం అవుతాయని గ్రామాలు ఎక్కువ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించ లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అప్‌లోడ్ చేయలేక ఉద్యోగులు మానసికంగా సతమతం అవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని పలుమార్లుగ్రామ సర్పంచులు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని వారు అభివృద్ధి చేశారు. పై విషయమై ఎంపిడిఓ షకీలా బదిలీపైన వెళ్లారు. కొత్తవారు రాని కారణంగా ఉన్న వాళ్లకే అదనంగా బాధితలు అప్పగించామని వారు తెలిపారు.

మిషన్ ఇంద్రధనుస్సును విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి

పుట్టపర్తిటౌన్, జులై 19, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా మిషన్ ఇం ద్రధనస్సు కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన పుట్టపర్తిలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, గర్భవతులు, ఆన్‌లైన్ నమోదు చేయుటకు యువిన్ పోర్టల్ శిక్షణను మధుకర్, సహాయకులు విజయ్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి ఎపిఎస్‌సిపిసిఆర్ సభ్యుల పర్యటన

పుట్టపర్తిరూరల్, జులై 19, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ (ఎపిఎస్‌సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, బత్తుల పద్మావతిలు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వారు జులై 20వ తేది బుధవారం పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, పుట్టపర్తిలో ప్రైవేటు ఆతిథి గృహంలో విడిది చేసి ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్‌ను, 11:30 గంటలకు జిల్లా ఎస్‌పిని మర్యాద పూర్వకంగా కలుసుకొని జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు అధికార యంత్రాంగం చేపట్టిన, చేపట్టబోతున్న అంశాలపై చర్చిస్తారన్నారు. మధ్యాహ్నం 02:30 గంటలకు జిల్లాలోని ఐసిడిఎస్ సిడిపిఓలతో బాల్యవివాహాల నిర్మూలనపై పుట్టపర్తి ఎంపిడిఓ కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అలాగే సాయంత్రం 04:00 గంటలకు బుక్కపట్నం డైట్ కళాశాల నందు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం (ఆర్‌టిఇ 2009) ప్రకారం ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలు కల్పించిన సీట్లపై జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. రాత్రి పుట్టపర్తిలోనే బస చేసి 21వ తేది ఉదయం 10:30 గంటలకు హిందూపురం చేరుకొని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు పరిశీలించనున్నట్లు తెలియజేశారు. ఉదయం 11:00 గంటలకు లేపాక్షి చేరుకుంటారని, కెజిబివి స్కూల్‌ను సందర్శించి మద్యాహ్నం 02:00 గంటలకు రోడ్డు మార్గన పుట్టపర్తి బాలసదన్‌కు చేరుకొని అక్కడ పిల్లలు, సిబ్బందితో భేటి కానున్నట్లు తెలిపారు. తిరిగి సాయంత్రం 04:00 గంటలకు రైలుమార్గాన గుంటూరు బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జులై 19, ప్రభాతవార్త

పుట్టపర్తి ఆర్‌డిటిసి డిపో నందు జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ అధ్యక్షతన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఆర్‌టిసి కార్మికులు క్షీరాభిషేకం చేశారు. ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు ముఖ్యమంత్రి ప్రభుత్వంలోకి విలీనం చేయడం, రిటైర్మెంట్ వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచడం, పిఎఫ్ హయ్యర్ ఆప్షన్ ద్వారా అధిక పెన్షన్ రావడానికి కృషి చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతా పూర్వకంగా ఈ క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇనాయతుల్లా, సూపర్‌వైజర్, గ్యారెజ్ సిబ్బంది, కార్యాలయ, సెక్యూరిటీ సిబ్బంది, అన్ని అసోసియేషన్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాల నిర్వహణకు అనుమతి ఉత్తర్వులు

కొత్తచెరువు, జులై 19, ప్రభాతవార్త

శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వహణకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించుకునేందుకు అనుమతులు మంజూరైనట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో తెలియజేశారు. అయితే ఇటీవల ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా క్లాసులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను విద్యా శాఖ అధికారులు సీజ్ చేసిన విషయం విధితమే. అయితే ప్రభుత్వం నుండి శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వహణకు ఉత్తర్వులు అందడంతో పాఠశాలను పునఃప్రారంభించవచ్చని ఆమె తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించగలరని డిఇఓ తెలియజేశారు.

కిలారి శ్రీనాథ్‌ను అభినందించిన చంద్రబాబు

చంద్రబాబుతో మైలసముద్రం వాసి కిలారి శ్రీనాథ్

**కొత్తచెరువు, జులై 19, ప్ర

03ATP19_03ATP19.qxd 19-07-2023 PM 10:56 Page 1

పాఠశాలల్లో లోపాలు కనిపిస్తే చర్యలు తప్పవు
- ఆర్జెడి ఎం.వెంకటకృష్ణారెడ్డి హెచ్చరిక

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని సైన్ సెంటర్‌లో జిల్లాలోని ఎంఈఓ-1, ఎంఈఓ-2, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌తో ఆర్జెడి ఎం.వెంకటకృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల స్కూల్స్ విజిట్స్‌లో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ఎంఈఓ అంతా జాబ్ చార్ట్ ప్రకారంగా పనిచేయాలన్నారు. స్కూల్స్ తనిఖీలకు వెళ్లినప్పుడు టీచర్లతోపాటు విద్యార్థుల అటెండెన్స్ పరిశీలించాలన్నారు. పాఠశాలకు విద్యార్థులు ఎవరైనా రాకపోతే ఎందుకు రాలేదు అని సంబంధిత టీచర్/హెచ్ఎం ఆరా తీసి వాళ్ల ఇంటికి వెళ్లి తెలుసుకోవాలన్నారు. అలా చేస్తే విద్యార్థుల హాజరు సంఖ్య పెరుగుతుందన్నారు. ఒక స్కూల్ నుంచి మరొక స్కూల్‌కి జాయిన్ అయిన విద్యార్థులు గురించి ఆరా తీయాలన్నారు. అలా ఆరా తీయకపోవడం వలన డ్రాఫ్ఆట్ సంఖ్య ఎక్కువగా కనబడుతుందన్నారు. బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలన్నారు. విద్యార్థులందరికీ జే వికీ కిడ్స్ అందజేశామని, ఆ కేట్స్ తోనే విద్యార్థులు స్కూల్స్‌కి రావాలన్నారు. అది కూడా యూనిఫారంలోనే రావాలన్నారు. వంద శాతం అడ్మిషన్లు నిర్వహించాలన్నారు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ వీడియోలను విద్యా శాఖలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ చూసి పాటించాలన్నారు. ప్రతిరోజు టీచరు లెసన్ ప్లాన్‌తోనే స్కూల్‌కి రావాలన్నారు. విద్యార్థులు నోటుబుక్‌లను టీచర్లు కరెక్షన్ చేస్తుండాలన్నారు. ఈ నెల 22వ తేది లోపుసెమిస్టర్-2 పుస్తకాలు అన్ని విద్యార్థుల చేతుల్లో ఉండాలన్నారు. అలాగే సెమిస్టర్- వన్‌పుస్తకాలు కూడా ఉండాల న్నారు. ఆగస్టు ఒకటి నుంచి ఎఫ్ఏ-వన్ పరీక్ష లు జరుగుతాయని, ఈ పరీక్ష లను 3 నుంచి 9వ తరగతి విద్యార్థులంతా ఇంగ్లీష్ లోనే రాయాలన్నారు. తెలుగులో రాస్తే అందుకు టీచర్లే బాధ్యత అన్నారు. ఎంఈఓలు, హెచ్ఎంలు వారి పరిధిలోని గ్రామ/ వార్డు సచివాలయాలను తెలుసుకుని, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు వివరాలు కూడా తెలుసుకోవాలన్నారు. వారందరితో సమావేశం నిర్వహించి వాలంటరీ ద్వారా విదార్థులం దరూ పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాల న్నా రు. టెన్త్, ఇంటర్ ఫస్ట్రీయిల్ అయిన విద్యార్థులను వంద శాతం చేర్పించు కోవాలన్నారు. స్మార్ట్ టివిలు, ఐఎఫ్‌పి ప్యాన ల ను వినియోగించాలన్నారు. విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు చేయించాలన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రతిది విద్యార్థులకు ఉపయో గపడా లన్నారు. అన్ని రకాల గ్రాంట్స్‌లు ఇస్తు న్నామన్నారు. ఓవరాల్ గా అడ్మిని స్ట్రేషన్, అకాడమిక్‌లో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. మూడు నుంచి 10వ తరగతి, 6 నుంచి పదవ తరగతి విద్యార్థులు ఉన్న స్కూల్స్‌లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉండకూడదన్నారు. ఒకవేళ తక్కువగా ఉంటే ప్రైమరీ లేదా యూ పీ స్కూల్స్ నుంచి సర్దుబాటు చేసుకోవాలన్నారు. నాడు-నేడు పనుల ను, యుడైస్‌ని గడువులోపు పూర్తి చేయాలన్నారు. సింగల్ టీచర్ ఉన్న స్కూల్స్‌లో టీచర్ సెలవు పెడితే సిఆర్‌పిలను వినియోగించు కోవాలన్నారు. ఉన్నవి వినియోగించుకోవాలని, లేనివి వినియోగంలోకి తీసుకురావాల న్నా రు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తే విజయవం తంగా ముందుకెళ్తా మన్నారు. ఎంఈఓ -1, ఎంఈఓ -2లకు త్వరలో జాబ్ చార్ట్ వస్తుందని, ఎంఈఓ-2లకు జీతాలు కూడా త్వరలో వస్తాయన్నారు. ఎం ఈఓ-1, ఎం ఈఓ-2 ఇద్దరూ ఒకటేనని, ఎలాంటి భేదాభిప్రాయం లేకు ండా అందరితో సమన్వయం చేసుకుని బాగా పనిచేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లో డీఈఓ ఎం.సాయిరామ్, డివైఈ ఓలు పద్మ ప్రియ, శంకర్‌ప్రసాద్, ఎడి కృష్ణయ్య, డీఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబులరెడ్డి, ఏపిఓలు మారుతి, నాగరాజు, నారాయ ణస్వామి, ఎండి ఎం కో-ఆర్డినేటర్ ముస్తాక్ అహ్మద్, ఎంటిఎఫ్ కో-ఆర్డినేటర్ పాండురంగ, ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డి

తోపుడు బండ్ల వ్యాపారుల పొట్టకొట్టొద్దు : సిపిఎం నేతలు

అనంతపురం అర్బన్, జులై 19 ప్రభాతవార్త

జిల్లా సర్వజన ఆసుపత్రి ఎదుట తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుని జీవిస్తున్న 50 కుటుంబాలను పొట్టకొట్టే కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పోరే షన్ అధికారులు విరమించుకోవాలని సిపిఎం నగర కార్యదర్శిలు వి.రా మిరెడ్డి, ఆర్‌వి.నాయుడు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్పోరే షన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటున్న వారిని అక్కడ నుంచి ఖాళీ చేయించే కార్యక్రమాన్ని అనంతపురం కార్పోరేషన్ అధికారులు సమాయత్తం అయ్యే కార్యక్రమాన్ని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలోఅడ్డుకుని తోపుడు బండ్లు వ్యాపారస్తులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా సిపిఎం నగర డివిజన్ కార్యదర్శిలు వి.రామిరెడ్డి, ఆర్‌వి. నాయుడు మాట్లా డుతూ.. 1980 నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వ జన ఆసు పత్రి ఎదుట సుమారు 50 కుటుంబాలు రోగులకు అవసరమైన తినుబం డారాలు అంది స్తూ జీవనం సాగిస్తున్న వారిని ఉన్న ఫలంగా ఖాళీ చేసేందుకు మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. గవర్నర్ జిల్లా ప ర్యటన సందర్భంగా తోపు డు బం డ్ల వారిని మూడు రోజుల క్రితం ఖాళా చేయించారని ఇ ప్పుడు అక్కడి నుంచి శాశ్వ తంగా పంపించే కార్యక్రమం చేపట్టారని విమరి శించారు. అన ంతపురం నగరంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిన ఏమీ చేయలేని అధికారులు పేద లపై తమ ప్రతాపం చూపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, బాబు, అధ్యక్షులు మూర్తుజా, రాజీవ్ కాలనీ ఉపసర్పంచు మసూద్, ప్రకాష్, ఆటో వర్కర్స్ యూనియన్ ఇర్ఫాన్, అజాం తోపు డు బండ్ల కార్మిక సంఘం నాయకులు రవి, కుమార్, వెంకటరత్నం, అనిత, నాగేంద్రమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం
- సిపిఐ బస్సు యాత్రతో జగన్ ప్రభుత్వానికి చరమగీతమే - ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 6 వరకు బస్సు యాత్ర కొనసాగుతుంది - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో

రానున్న ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు ఏకమవుతున్నాయని దేశ వ్యాప్తంగా ఎన్డీయే కూటమికి నూకలు చెల్లినట్లేనని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. సీపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఆ పార్టీ కార్యవర్గ సభ్యుడు లింగమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో తామే విజయం సాధిస్తామని కేంద్రంలో తమ ప్రభుత్వమే అధికార బాధ్యతలు చేపడుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నేడు 39 పార్టీల ప్రతినిధులతో ప్రధాని మోదీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా సారథ్యంలో ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సహాయ కార్యద ర్శిలు నారాయణస్వామి, మల్లికా ర్జున, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

.రైతు రుణాలన్నీ మాఫీ చేయాలి
- ప్రతి రైతుకు 10వేలు ఆర్థిక సాయం అందించాలి - ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతు రుణాలన్నీ మాఫీ చేయాలని ప్రతి రైతుకు 10వేలు ఆర్థిక సాయం అందించాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యా లయంలో రైతు సంఘం నియోజకవర్గ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రాము, టీడీపీ సీనియర్ నాయకులు పొడ్రాళ్ల రవీంద్ర, వెంకటేష్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నీళ్లపాల రామకృష్ణ, సిపిఐ నాయకులు టి.రామా ంజినే యులు, సిపిఎం నాయకులు భాస్కర్, లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామ్ చరణ్ యాదవ్, రామాంజినేయులు, బిఎస్‌పి జిల్లా నాయకులు రామాం జినేయులు, ముళ్లా హుస్సేన్, చేనేత కార్మిక సంఘం నాయకులు నేసే మధు, గిరిజన సమాఖ్య నాయకులు అనుదియ నాయక్, అనుదియ నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు ప్రయోజనాలు కాపాడేందుకు రైతుల అభిప్రాయాలను తీసుకుని విత్తన చట్టం తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని, రైతులు వేసిన ప్రతి పంటకు బీమాను వర్తింప చేయాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు, కౌలు రైతుకు ప్రతి నె లా 10 వేల పెన్షన్ అందిం చాలన్నారు. ఈ నెల 24వ తేది జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్, భయన్న, గంగాధర్, గోపాల్, శేఖర్, నవీన్, సుధాకర్, జోసెఫ్, లలితమ్మ, సంజీవ రాయుడు, రామాంజినేయులు, చెన్నప్ప, ఆంజినే యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిన్నప్ప యాదవ్

పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే నైతిక అర్హత రోజాకు లేదు
- జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, జులై 19 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యా ణ్ గురించి మాట్లాడే నైతిక అర్హత మంత్రి రోజాకు లేదని, అలాంటి రోజు వైసీపీలో తన ఉనికి కాపాడుకునేందుకు ఎన్‌డిఏ సమావేశానికి హాజరైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దళారి అంటూ వ్యాఖ్యలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభు త్వంపై రోజురోజుకు ప్రజా వ్యతి రేకత తీవ్ర మవుతుండం, అదే సందర్భంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిబద్ధత పట్ల విశేష ఆదరణ పెరుగుతుండటంతో వైసీపీ మంత్రులకు కంటి మీద కునుకు కరువైందన్నారు. జనసేన సామర్థ్యం తెలుసు కనుకే భారత ప్రధాని మోడీ ఎన్డీఏ పార్టీల సమావేశానికి జనసేనను ఆహ్వానించారన్నారు. జనసేన అవలంభిస్తున్న రాజకీయ వ్యూహంతో రానున్న సాధారణ ఎన్నికల్లో వైసీపీ కకా వికలం కాకతప్పదన్నారు. సొంత నియోజకవర్గంలోనే ఆదరణ పోగొట్టు ్నన్న రోజా మరోసారి జనసేన అధ్యక్షులుపవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు చేస్తే జన సైనికుల ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని భవాని రవికుమార్ హెచ్చరించారు.

జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్

హెచ్ఎంల శిక్షణలో డిఈఓ ఆకర్షణ

పాటలు పాడుతున్న డీఈఓ ఎం.సాయి రామ్

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

నాయకత్వ లక్షణాలపై హెచ్ఎంలకు టీటీడిసిలో జరుగుతున్న శిక్షణలో బుధవారం రెండో రోజు సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాల్లో డీఈఓ ఎం.సాయిరామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జననీ జన్మభూమి, మామ చందమామ పాటలను పాడి అందరి నుంచి ప్రశంసలు పొందారు. అలరించారు. అలాగే హెచ్ఎంలు ఎంతో ఉత్సాహంగా పాటలు పాడి జోక్స్ వినిపించి గజల్‌లు వినిపించి అలరించారు.

హెచ్ఎం, ఎంఈఓల సమస్యలు పరిష్కరించండి
- ఆర్జెడికి ఎస్సీ, ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓల సంఘం వినతి

ఆర్జెడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

మండల విద్యాశాఖ అధికా రులు, నూతనంగా నియమిం చబ డిన ఎంఈఓ 2లు, హెచ్ఎం లు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని ఎస్సీ, ఎస్టీ, ఎంఈ ఓల సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్ఫ్ డ్రాయింగ్ పవర్, ఎంఈఓ 2 జాబ్ చార్ట్, వేత నము, నూతనంగా సృష్టించబడిన హెచ్ ఎం పోస్టులో డిడిఓ క్యాడెర్ స్ట్రెంత్ అప్‌డేషన్, ఎంఆర్సి, సిఆర్‌సి, స్కూల్ గ్రాంట్ విడుదల విడుదల చేయాలన్నారు. హెడ్‌మాస్టర్లను నియమి ంచినం దుకు ప్రభుత్వానికి, విద్యా శాఖ అధికారులు అందరికీ కృతజ్ఞాభి నందనలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు తార చంద్రనాయక్, రాష్ట్ర నాయకులు ఓబులపతి, భవాని శంకర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21వ తేది నుంచిరాప్తాడు నియోజకవర్గంలో మహాశక్తి చైతన్య యాత్ర
- ముత్తకుంట్ల నుంచియాత్రను ప్రారంభించనున్న పరిటాల సునీత

అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో

మహానాడులో టీడీపీ అధినేతచంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 21వ తేది శుక్రవారం నుంచి మహాశక్తి చైతన్య యాత్ర చేపట్టనున్నారు. ముఖ్యంగా మహిళా నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఈ యాత్ర కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామం నుంచి ప్రారంభం కానుంది. మాజీ మంత్రి పరిటాలసునీత ఈ కార్యక్రమంలో పాల్గొని యాత్రను ప్రారంభిస్తారు. మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన మహాశక్తి పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ మహాశక్తి చైతన్య యాత్ర చేపడుతున్నట్టు మహిళా నేతలు తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక ప్రచార వాహనాలు కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాల్లో 41 గ్రామ పంచాయితీలలో ఈ యాత్ర సాగేలా ప్రణాళిక తయారు చేసినట్లు వివరించారు. కనగానపల్లిలోనిముత్తవకుంట్లలో ఈ నెల 21న యాత్ర ముత్తవకుంట్లలో ప్రారంభమై, 22న మామిళ్లపల్లి, 24న అనం తపురం రూరల్ మండలం తాటిచెర్ల, 25న రాచానపల్లి, 26న ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామాల్లో యాత్ర సాగుతుందన్నారు. మిగిలిన రోజులకు సంబంధించిన షెడ్యూ ల్‌ను త్వరలో ప్రకటిస్తామని మహిళా నేతలు తెలిపారు. ఈ యాత్ర ద్వారా గతంలో తెలు గుదేశం పార్టీ మహిళలకు ఏం చేసింది.. ఇప్పుడున్న అధికార పార్టీ ఏం చేస్తోందని వివరి స్తామని తెలిపారు.

మాట్లాడుతున్న టీడీపీ నేతలు

దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో నిత్యావసరాల వస్తువులైనా బియ్యం, కందిపప్పు, వంట నూనెలు, ఇతర వస్తువుల నిరంతర ధరల పెరుగుదల, వ్యత్యాసాలపై బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతపురం లీగల్ మైట్రలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఆధ్వర్యంలో అనంతపురం, గార్లదిన్నె, ఆత్మకూరు, హిందూపురం, రాయదుర్గం పట్టణంలో ఆకస్మిక తనిఖీలు జరిపి 26 కెజిల బస్తాలు 25 కెజిలు ఉన్నందున 6 కేసులు, వంట నూనెలు తక్కువ తూకం ఉన్నందుకు 2 కేసులు మొత్తం 8 కేసులు నమోదు చేసి రూ.1,25,000ల జరిమానా విధించారు. ఇంకను 2 కేసులు పెండింగ్ ఉన్నవి, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసి సుధాకర్, ఇన్స్‌పెక్టర్‌లు, జి.శంకర్, మహ్మద్‌గౌస్, జి.శివశంకర్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మైట్రలజీ అధికారులు

రజక వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి
- మండల రజక వృత్తి దారుల అధ్యక్షులు పెద్ద రంగయ్య

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

రజకుల సమస్యలపై జిల్లా కేంద్రంలో ఈ నెల 21న నిర్వహించనున్న రజక వృత్తి దారుల రాష్ట్ర సమాఖ్య సదస్సును విజయవంతం చేయాలని మండల రజక వృత్తి దారుల అధ్యక్షులు పెద్ద రంగయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రి కా సమావేశంలో మాట్లాడుతూ.. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న రజక సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న పెద్ద రంగయ్య

మర్యాద పూర్వకంగా పార్థసారథిని కలిసిన బ్యాళ నాగేంద్ర

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధిగా నియమితులైన బ్యాళ్ల నాగేంద్ర బుధవారం సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారథిని అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరిని, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంకి వ్యతిరేకంగా పోరాడుతామని, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అధిక శాతం కార్మిక వృత్తిలో ఉన్నారని, అట్టివారి కోసం తెలుగుదేశం పార్టీ తరుపున పోరాడటానికి సిద్ధంగాఉన్నామన్నారు. ఆయన వెంట హిందూపురం టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నాగభూషణం, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బండి పరుశురామ్, బిసి సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహ, చెంద్రాయుడు, పరందామ, నాగముని, కె.విశ్వనాథ్, దండు కేశవ, నారాయణస్వామి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్థసారథికి పూల బొకేను అందిస్తున్న బ్యాళ్ల నాగేంద్ర

రమణ కొట్టాల అభివృద్ధికి కృషి చేస్తా
.చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివ శంకర్.

అనంతపురం రూరల్, జులై19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలోని రమణ కొట్టాల అభివృద్ధికి కృషి చేస్తానాని గ్రామ సర్పంచ్ శివ శంకర్ తెలిపారు. రమణ కొట్టాలలో వీధిలైట్లు లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాలా అధ్యక్షులు రమణ సర్పంచ్ దృష్టికి తీసుకపోవడంతో ఆయన వెంటనే స్పందించి సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లాలతో కలసి కాలనీలో పర్యటించి ప్రజల ఇబ్బందులను గుర్తించి కాలనీ మొత్తం వీధిలైట్లు ఏర్పాటుకు పంచాయితీ నిధులతో 25 వీధిలైట్లును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శివ శంకర్ మాట్లాడుతూ రమణ కొట్టాలలో డ్రైనేజీ కాలువలు,సిసి రోడ్లు ఏర్పాటు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మా కాలనీ అభివృద్ధికి పాటు పడుతున్న సర్పంచ్‌కు కాలనీ ప్రజలందరి తరుపున ధన్యవాదములు తెలియజేయడం జరుగుతుందన్నారు.

రమణకు వీధిలైట్లును అందజేస్తున్న సర్పంచ్ శివ శంకర్.

ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం
- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

ఆలూరు సాంబశివారెడ్డి షిర్డి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రంగనాయకులు చెరువుపై షిర్డిసా యిబాబా ఆలయ అభివృద్ధికి సహ కారం అందిస్తామని రాష్ట్ర ప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శింగనమల మండలకేంద్రంలోని షిర్డిసాయిబాబా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కమ్యునిటీ హాల్‌ను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నిధుల నుంచి 10 లక్షలు మంజూరు చేయించి కమ్యునిటీ భవనం పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలూరు సాంబశివారెడ్డికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధయక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనాథ్, వేఖర్, రమణ, రామకృష్ణ, రాము, బొమ్మన భాస్కర్‌రెడ్డి, ఎం.నవీన్, చిన్నపరెడ్డి, సాకే లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంలో మహిళాలకు రక్షణ కరువు
మహిళాలపై జరుగుతున్న దాడులు,హింసలను అపాలి రాప్తాడు నియోజకవర్గ టిడిపి మహిళాలు.

అనంతపురం రూరల్, జులై 19 ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని మహిళాలకు రక్షణ లేకుండా పోయిందని రాప్తాడు నియోజకవర్గ టిడిపి మహిళాలు పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళాలపై జరుగుతున్న దాడులు, అత్యా చారాలను నిరసిస్తూ బుధవారం మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరుకు అనంత రూరల్ మండలం పాపంపేటలో వారు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట మహిళాలపైన దాడులు, అత్యాచారాలు జరుగుతునే ఉన్నాయన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరుకే దిశ చట్టం తీసుకవచ్చి దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారని కానీ వాటీ వలన మహిళాలను ఎటువంటీ ఉపయోగంలేదన్నారు.దాడులు జరిగిన మహిళాలు దిశ పోలీస్ స్టేషన్లకు వెళ్లితే అక్కడ మహిళాలకు న్యాయం జరగడంలేదన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే మహిళాలపై దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.వైకాపా ప్రభుత్వంలో మహిళాలపై ఏవిధంగా దాడులు జరుగుతున్నాయో అదే విధంగా టిడిపి అది.నేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను తెలియజేయడం కోసం ఈ నెల 21 నుంచి రాప్తాడు నియోజకవ్గరంలో మహాశక్తి చైతన్య యాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగు మహిళాలు

పేద ప్రజలకు ఎంతో అండ వైఎస్సాఆర్ బీమా
మృతురాలి కుటుంబానికి బీమా పంపిణీ.. ప్రజాప్రతినిధులు,అధికారులు.

అనంతపురం రూరల్, జులై 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో అండగా జగన్ ప్రభుత్వం తీసుకవచ్చిన వైఎస్సాఆర్ బీమా నిలుస్తుందని అనంత రూరల్ రుద్రంపేట గ్రామ సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్,ఎంపిటిసి నారాయణమ్మ, పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామానికి చ

04ATP19_04ATP19.qxd 19-07-2023 PM 10:56 Page 1

అభివృద్ధే మా లక్ష్యం - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జులై 19 ప్రభాతవార్త

ప్రజాభివృద్ధే మా లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నెహ్రూ,గుప్తా, వి.కే.ఆధి నారాయణరెడ్డి కాలనీలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న సిసి రోడ్లను బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమి, ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖితతో కలిసి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. స్వర్గీయ వైఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచవా లయ వ్యవస్థ ద్వార ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతు న్నా మని ఈనేపథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకించి పామిడి అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని త్వరలోనే పట్టణ రూపురేఖలను మార్చబోతున్నా మని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభి. వృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గదర్శకులుగా మారారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ద్వార ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరికి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియజేస్తూ జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగి చేసుకోవాలని కోరారు. ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ

సిసి రోడ్డు శిలాపలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

సిసి రోడ్డు శిలాపలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

దేశానికే గర్వకారణం అన్నా రు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. అనంతరం వారంతా రోడ్లుకు ఇరువైపులా మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర, పామిడి ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, తహశీల్దార్ సునీతాబాయి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి నా రాయణ రెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, వ్యవసాయ అధికారిణి లీనా వసుం ధర, ఆర్ఐ క్రాంతికుమార్, ఏపిఎస్పీడిసిఎల్ ఏఈ మధుసూదన్, పంచా యతీరాజ్ జేఈ హేమ్లానాయక్, వైస్ ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయ కన్వీనర్లు బిబిఎస్ ఆసిఫ్, ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు జానకిరామిరెడ్డి, జోజోడే కుమార్, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, పి.కొత్త పల్లి ఎం. హెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, మునగల రంగనాయకులు, రామచంద్ర, నాగేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కుమ్మెత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రమంలోని ప్రధాన సమస్యలను పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,జూలై 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని వీరాపురం గ్రామం నం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి విచ్చేశారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కాలనీల యందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తుండగా మహిళలు ప్రధానంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు సీసీ రోడ్ల పైన ప్రవహిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.అదేవిధంగా ఎస్సీ కాలనీ యందు 11 ఎవి విద్యుత్ లైన్ ఇండ్లపై వెళ్లినట్లు అనేక సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ప్రజలు పేర్కొన్నారు.ముఖ్యంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థ,ఇండ్ల నిర్మాణంనకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నమించారు,మీ సమస్యలను సరిష్కరిస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామి ఇచ్చారు. ప్రతి కుటుంబానికి చేయుతనందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న ట్లు సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రత్యేక చోరవ తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక శ్రద్దతీకోవాలని కోరారు.రాష్ట్రంలో అభివృ ద్ధి జరగాల ంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరల ఆశార్వదించాని ఆయన కోరా రు.ప్రజలకు అన్ని విధాల సేవ చేస్తున్న జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు ఎంపీడిఓ మునిస్వామి, వ్యవసాయ అధికారి మంజునాథ్, హౌసింగ్ ఏఈ గణేష్, ఈఓ భాస్కర్,వెలుగు సీసీ సన్నప్ప, జడ్పిటిసి స్వారక్క నరసి ంహమూర్తి, ఎంపీపీ ఈర న్న,వైస్ ఎంపీపీలు కృష్ణ మూర్తి, రంజిత్ కుమార్, స్థానిక వైకాపా నాయకులు సురేష్, వడ్డే శ్రీనివాసులు, తిమ్మన్న, యువ నాయకుడు రాజశేఖర్, వైకాపా నాయకులు త్రిలోక్ నాథ్, సిద్దప్ప, నారాయణ, జె.కె.మూర్తి, లాయర్ సురేష్, డైరెక్టర్లు చిక్కన్న, అగ్రహారం రాజు, గాదీరప్ప, సీనియర్ నాయకుడు పెలుబండ ప్రసాద్, కెంచప్ప, డిలర్లు, శివకుమార్, మంజు,ఆలయ కమిటీ చైర్మన్ మం జునాథ్, ఆటో తిప్పయ్య, ఉదుగూరు శివ,శివరం మంజునాథ్,డిలర్ తిప్పే స్వామి,(గామ కార్యదర్శి ఉషా,వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్నలతో పాటు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.ఎస్ఐ వె ంకటేశ్వర్లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నాం - ఎమ్మెల్యే శంకర నారాయణ

రొద్దం,జూలై 19,ప్రభాతవార్త: పదల సంక్షేమం కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేస పేట్టి పారదర్శకంగా అమలు చేస్తున్నామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు తెలియజేశారు.రొద్దం పంచాయతీ పరిధిలోని కందుకూరిపల్లి,చిన్నకోడపల్లి గ్రామాలలో ఎమ్మెల్మే శంకర నారా యణను వైసీపీ అభిమానులు బాణాసంచా పేట్చూతూ,డప్పులు మోగిస్తూ, పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వేళ్లి సంక్షేమ పథకాలు సమయానికి అందుతున్నాయ లేదా అని ఆరా తీశారు.ఏమైన సమస్యలు ఉంటే అక్కడికి అక్కడే సచివాలయ సిబ్బం దికి,వాలంటీర్లకు హుకుం జారీ చేస్తు ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిం చారు.గ్రామాలకు రోడ్డు లేదని పెన్నా నదిలో వెళ్లడానికి చాలా ఇబ్బంది పడా ల్సి వస్తుందని అంతేకాకుండా చెరువు నిండి మరువ పోవడంతో బయట కు వెళ్లలేని పరిస్థితి ఏర్పాడిందని ఇప్పటికైనా తమ ఇబ్బందులను అర్థం చేసుకోవాలని మొర పెట్టుకోవడం జరిగింది. ఎమ్మెల్యే సమస్యలు విని సానుకూలంగా స్పందించి, ప్రణాళి కలు సిద్ధం చేయాలని అధికారులకు తెలియజేశారు.అంతే కాకుండా గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొందని ఎప్పట కప్పుడు బయటకి తీసివేయా లన్నారు. కందుకూర్లపల్లి గ్రామం ఆంజనేయస్వామి కాంపౌడ్ వాల్‌కు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూపా, కన్వీనర్ తిమ్మయ్య, ఎంపీపీ చంద్రశేఖర్, బి.నారాయణరెడ్డి, మారుతి రెడ్డి, ఎన్. నారాయణరెడ్డి,రవి శేఖర్‌రెడ్డి, నరసింహులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డీలర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, అన్నిశాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

స్పెయిన్ బృందంచే ఫుట్‌బాల్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ
- ప్రారంభోత్సవానికి హాజరైన సీఐలు, ఎస్ఐ

మాట్లాడుతున్న రూరల్ సీఐ బి.శేఖర్

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న స్పెయిన్‌కు చెందిన శిక్షకుల బృందం

ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త

పట్టణంలోని పోలీస్ మైదానం బుధవారం సాయంత్రం ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్పెయిన్‌కు చెందిన 10 మంది శిక్షకుల బృందం ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి యుపీఎస్ సీఐ వి.హరినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ క్రీడలను, క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తూ వారి భవిశత్తుకు బంగారు బాట వేస్తోందన్నారు. ముఖ్యంగా ఫుట్‌బాల్ క్రీడాకారులకు మెల కువలు నేర్పించడానికి ఉరవకొండకు స్పెయిన్ దేశానికి చెందిన శిక్షకులను రప్పించడం ఎంతో గొప్ప విషయమన్నారు. క్రీడాకారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు సి.మారుతీప్రసాద్, ఓబుళపతి, లయన్స్ క్లబ్ కార్యదర్శి సురేంద్ర, పీసీ కులశేఖర్‌రెడ్డి, ఆర్డీటీ సంస్థ నుంచి దాదాఖలంధర్, శేఖర్, కిషోర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత
- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు వున్నప్ప టికి ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేస్తూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని వన్నెదొడ్డి గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచు బేడల లక్ష్మీదేవి, జిల్లా నేత బేడల వెంకటరాముడుల ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో భారీ గజ మాలతో ఆయనకు స్వా గతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి మాట్లా డుతూ సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభు త్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుం తకల్లు వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీల యాదవ్, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌టిపిటిసి రాధికాయాదవ్, తహశీల్దార్ మహ బూబ్‌బాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, బూత్ కన్వీనర్ రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్ దస్తగిరి, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

తెదేపా అధికారంలోకి రాకపోతే రాష్ట్రం అంధకారం
-మాజీ మంత్రి పల్లె

మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, జులై 19, ప్రభాతవార్త

2024 ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్రం అంధకా రంలోకి వెళుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేం ద్రమైన కొత్తచెరువులోని శ్రీ విద్య ఫంక్షన్ హాలు నందు బుధవారం సాయంత్రం మండల నాయకులు, కార్యకర్తలతో బూత్‌స్థాయి ఓటరు వెరిఫికేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జులై 21 నుండి ఆగస్టు 21 వరకు ఒక నెల పాటు చేపడుతున్న బూత్‌స్థాయి ఓటరు వెరిఫికేషన్‌కు 38 బూత్‌లలోని ఆయా బూత్‌లకు సంబంధించి తెదేపా నాయకులు తప్పక హాజరు కావాలని సూచించారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, గత తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చే 40 సంక్షేమ పథకాల వరకు కోత విధించి మరికొన్ని సంక్షేమ పథకాలకు పేర్లు మార్చుకోవడం జరిగిందన్నారు. కావున ప్రతి బూత్ లెవల్ నాయకులు ఈ ఎన్నికల జాబితా సర్వేలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

నిర్వహణ అస్తవ్యస్తం..అవస్థలే సమస్తం..!

తాడిపత్రి, జులై 19 ,ప్రభాతవార్తః

ఈ చిత్రంలో కనిపిస్తున్న యాడికి మండలం కొట్టాలపల్లికి చెందిన చంద్రశేఖర్,యుగంధర్ అనే బాధితులు తమ కుటుంబ సభ్యుల జనన, మరణ ధృవీకరణ పత్రాల నకలు, సవరణల కోసం పంచాయతీ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా స్పందించే నాథుడే కరవయ్యారు.దస్త్రాలు తమ వద్ద లేవంటే తమవద్ద లేవని పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని వీరు వాపోతున్నారు. యాడికి మండలంలోని పంచాయతీ,రెవెన్యూ శాఖల్లో దస్త్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో తాము అవస్థలకు గరవ్వాల్సి వస్తోందని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. పంచాయతీల్లో నమోదు చేసుకునే జనన,మరణ వివరాలకు సంబంధించిన దస్త్రాలు అటు పంచాయతీ కార్యాలయాల్లో లేక, ఇటు రెవెన్యూ కార్యాలయంలో లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. ఆయా పంచాయతీలకు సంబం ధించిన కార్యదర్శులు బదిలీ పై ఇక్కడి నుంచి వెళ్లే సంద ర్భంలో ఇక్కడికి బదిలీపై వచ్చే కార్యదర్శులకు దస్త్రాలు సక్రమంగా అందచేయడం లేదని, వీటిపై మండల స్థాయి అధికారులు దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరికొందరు పంచాయతీ కార్యదర్శులు ఈ జనన, మరణ వివరాల దస్త్రాలను రెవెన్యూ శాఖకు అప్పగించామని చెబుతుంటే రెవెన్యూ అధికారులేమో తమకు అప్పగించలేదని కొట్టిపారేస్తున్నారు. మరి ఆ దస్త్రాలు ఏమైనట్లు, ఎక్కడికి వెళ్లినట్లు అని జనం ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల జనన,మరణ వివరాలు నమోదు చేసుకు న్నప్పటికీ జనానికి తిప్పలు తప్పడం లేదు. ప్రస్తుతం విద్య, ఉద్యోగం, స్థిర,చరాస్తుల పంపకాలు, బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలకు ఈ జనన, మరణ ధృవీకరణ పత్రాల అవసరం తప్పనిసరిగా మారింది. ఈ నేపథ్యంలో జనన, మరణ ధృ వీకరణ పొందాలన్నా, వివరాలు అందుబా టు లో లేవని ధృవీకరణ పొందాలన్నా పరి ష్కారంలేని సమస్యగా మారిందని బాధి తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న సుంక్ష పేరుతో సత్వరమే ధృవపత్రాలు ఇస్తు న్నా మని అధికారులు చెబుతున్నా ఇలాంటి సమస్య లకు పరిష్కారం చూప గలరా అంటూ జనం ప్రశ్నిస్తున్నారు. తూట్రాళ్లపల్లి,గుడిపాడు, వేము ల పాడు, వెంగన్నపల్లి, పుప్పాల, రాయలచెరువు తదితర పంచాయ తీలకు సంబంధించిన దస్త్రాలు కనుమరు గువ్వడంతో జనం సతమత మవుతు న్నారు. పంచాయతీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం, పంచా యతీ కార్యదర్శుల నిర్వాకం వెరసి ప్రజలకు సమస్యాత్మకంగా మారడం గమనార్హం. ఉన్నతాధికారులైనా ఈ సమస్యలపై దృష్టి సారించి తమ వెతలు తీర్చాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్నా బాధితులు చంద్రశేఖర్,యుగంధర్

వైసీపీ ప్రభుత్వంతోనే చేనేతల అభివృద్ధి - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం,జూలై 19,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని చేనేత కార్మికులకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా నేతన్న నేస్తం 24 వేల రూపాయలు ఐదవ విడత సందర్భంగా ధర్మవరంలో చేనేత అబ్దిదారులతో వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఇంచార్జ్‌లు, ప్రజలు భారీ ర్యాలీని ఎమ్మె ల్యే ఆధ్వర్యంలో నిర్వహిం చారు.జై జగన్ - జై కేతిరెడ్డి అన్న నినా దాలతో ర్యాలీ మార్మోగింది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి పట్టణం లోని వివిధ పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు అన్యా యం జరిగితే,చేనేత కార్మికులను అదుకునేందుకు 37 రోజులు దీక్ష చేయడం జరిగిందని,ఇందుకు సంఘీభా వంగా మద్దతు పలుకు తూ,ఆనాటి ప్రతి పక్ష నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కావడం,చేనేత కార్మికులకు పూర్తి దశలో న్యాయం జరిగిందని వారు తెలిపారు.చేనేత కార్మికుల నేతల సేస్తం రూపకల్పన ధర్మవరం నుండే ప్రారంభం కావడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.నేడు నేతన్న నేస్తం ఒక వరంగా మారిందన్నారు.12 వేల మంది చేనేత కార్మికులకు ఇంటి పట్టాలను కూడా ఇవ్వడం జరిగిం దన్నారు. అత్మహత్యలు చేసుకోన్న కుటుం బాలను కూడా తమ ప్రభుత్వం అదుకోని, ఆర్థిక సహాయాన్ని కూడా అందించి ందన్నారు.ఇటీవల ధర్మవరం వ్యాపారస్తులపై దాడి చేసిన అవినాష్ గుప్తా ను,రాజమండ్రి జైలుకు తరలిం చడం జరిగిందన్నారు.భవిష్యత్తులో కూడా చేనేతలకు అండగా ఉంటామన్నా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్,పెనుజూరి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు ఉడుముల రామచంద్ర,కో అప్షన్ సభ్యులు, వైసీపీ నాయ కులు కాచర్ల అంజి,సుభాన్ భాషా,వార్డు కౌన్సిలర్లు, ఇంచార్జ్‌లు,చేనేత నేతన్న లబ్దిదారులు వేల సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఈ ర్యాలీ విజయవంతం పట్ల ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారం దరికీ పేరే పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దృశ్యం - ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

క్రికెట్ నెట్స్‌ను ప్రారంభించిన ఆర్డిటి డైరెక్టర్ మాంచుఫెర్రర్

మడకశిర టౌన్,

జులై 19 ప్రభాతవార్త

ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ, స్థానిక క్రికెట్ అసోషియేషన్ సభ్యులసహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్స్‌ను ఆర్డిటి డైరెక్టర్ మాంఛూఫెర్రర్ చేతుల మీదు గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. మడకశిర పట్టణంలో క్రీడాకారులు పడుతున్న ఇబ్బందిని ఆర్డిటి సంస్థ డైరెక్టర్ దృష్టికి స్థానిక క్రీడాకారులు తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారులకు ఆట స్థలంకూడా లేని పరిస్థితుల్లో కనీసం క్రికెట్‌ను ప్రాక్టీస్ చేయడానికి క్రికెట్ నెట్స్ ఏర్పాటు చేయాలని డైరెక్టర్ మంచు ఫెర్రర్‌ను కోరిన నేపథ్యంలో మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో క్రికెట్ నెట్స్ ఏర్పాటు చేయడానికి అంగీకరించి ఏర్పాటు చేయించారు. అదే విధంగా క్రికెట్ అభిమానులంతా కలిసి మరో నెట్ ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా రెండు నెట్లను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రారంభో త్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈక ఆర్యక్రమంలో విశ్రాంతి జడ్జి శివలింగ గౌడ్, డాక్టర్ రవి శంకర్, చింతపండు మోహన్, సాయినాథ్, నాగేంద్ర, రాజా, అనంత్, తిమ్మరాజు, కెంపన్న, శ్రీరామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ నెట్స్‌ను ప్రారంభిస్తున్న ఆర్డిటి డైరెక్టర్ మంచుఫెర్రర్

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన
- సమావేశంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి,

జులై 19 ప్రభాతవార్త

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని కుమ్మర వాండ్లపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొని ప్రజలకు వివిధ రకాల దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వాలెంటీర్లు సర్వే ద్వారా గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ప్రజలకు కావాల్సిన దృవీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో అందజేసు న్నామన్నారు. వివక్షతకు తావులేకుండా అర్హత కలిగిన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. గజనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి
- విద్యార్తుల పట్ల విర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనాఖీ చేసిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

భోజన వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్

గోరంట్ల,జూలై 19, ప్రభాతవార్త: విద్యార్థులకు మ ధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. బుధవారం గోరంట్ల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజ నాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ మధ్యాహ్న భోజ నాన్ని నాణ్యతగా అందించడం అత్యంద ముఖ్య మని,అరుబయట కాకుండా షెడ్డులో అందించాలని, జగనన్న విద్యా కానుక సంబంధించిన ఈ కేవైసి ప్రక్రియను సకాలంలో త్వర